తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
29 సెప్టెంబర్ 2025
పేజీలు : 08



# వైద్యం అందిస్తూ.. అడవిలో వదిలేస్తూ..







ఉదారత చాటుకుంటున్న వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** మన దారిన మనం పోతున్నాం కదా దారిలో ఏం జరిగినా మనకెందుకులే అనుకునే రోజులివి. ఆపదలో ఉన్న వారు ఎవరైనా సరే మనుషులైన, పక్షులైన ప్రమాదంలో ఉంటే కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉంటుంది. ఆపద నుంచి విముక్తి కలిగించినప్పుడే నిజమైన సంతృప్తి. మీరు చూస్తున్న ఈ చిత్రాలలో సరిగ్గా అదే కనిపిస్తుంది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ పక్షుల చిత్రాలను తన కెమెరాలో బందిస్తూ అప్పుడప్పుడు పక్షులు ఆపదలో ఉన్నప్పుడు వాటిని కాపాడుతూ అవి గాయాల పాలైతే దవాఖానకు తీసుకెళ్ళి వైద్యం అందించి సురక్షితంగా నింగిలో ఎగరేసి జిల్లాలో మార్గదర్శకంగా నిలుస్తున్నాడు ఇతను చేస్తున్న సేవలను జిల్లా ప్రజలు కృష్ణను అభినందిస్తున్నారు.ఎప్పటిలాగే పక్షుల ఫోటోలను తీస్తున్న క్రమంలో అడవిలో కృష్ణకు ఓ కింగ్ ఫిషర్ పిట్ట ఆపదలో ఉన్నట్టు దూరం నుంచి పసిగట్టి నెమ్మదిగా దాని దగ్గరకు వెళ్లి చూడగా ఆ పక్షి కాళ్ళకు మాంజా దారం చుట్టుకుని ఉండి అది ఎగరలేని స్థితిలో ఉంది. వెంటనే కృష్ణ దాని కాళ్ళకు చిక్కుకున్న మిగతా 6లో..



# యువతకు మెండుగా ఉన్నత విద్యా అవకాశాలు

- విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ
- సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 28(జనంసాక్షి). :** యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

వార్త మెయిన్ 3లో

# జ్ఞాపకాలు కలిశాయి..

**25 వసంతాల తర్వాత ఒకే వేదికపై పాలకుర్తిలో ఓల్డ్ స్టూడెంట్ల ఆత్మీయ సమ్మేళనం**



**పాలకుర్తి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** వారంతా కలిసి చదువుకున్నారు, క్లాస్ రూమ్లో అనుబంధాల పునాదులు వేసుకున్నారు. ఆత్మీయతలు ఏర్పడిన చోటే అందరూ కలుసు కోవాలని ప్లాన్ చేసుకున్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్లో ఆదివారం జరిగిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం పాత జ్ఞాపకాలను కలిపింది. 25 వసంతాలను పూర్తి చేసుకున్న తమ సుదీర్ఘ ఎడబాటును ఒకే వేధికపై కలుసుకోవడంతో ఆనందం అవధులు దాటింది. గురువులకు పాదాభివందనం, స్నేహితులతో ఆత్మీయ ఆలింగనం.. బాల్యం లో చేసిన మధుర స్మృతులను గుండెనిండా గుర్తు చేసుకున్నారు. స్థానిక జెడ్పిఎస్ఎస్ స్కూల్లో 1999%-% 2000 బ్యాచ్లో టెన్త్ క్లాస్ వరకూ చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన ఓల్డ్ స్టూడెంట్లు గెట్టూ గెదర్ పార్టీని ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. వారిలో కొంత మంది ఉన్నత ఉద్యోగాలు చేస్తుండగా, మరికొంత మంది వివిధ ఉపాధిలో స్థిరపడ్డారు. 25 ఏండ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడంతో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు సెలబ్రేట్ చేసుకున్నారు. తాము చదివిన్నప్పుడు ఫ్యామిలీ ఇళ్ళులా ఉండే క్లాసు రూంలు ఇప్పుడు భవంతులలో నిర్వహిస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు. విడిపోయిన కాలం నుంచి తొలిసారిగా కలుసుకున్న జ్ఞాపకాల కోసం ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానం నేర్పిన గురువులు ఎం. సోమయ్య, సోమేశ్వర్ రావు, మహెందర్ రెడ్డి, యాదగిరి, డి. సోమయ్య, సత్య నారాయణ, ఆంజనేయులు, ఓల్డ్ స్టూడెంట్స్ చిలుకమారి నాగేశ్వర్, మామిండ్ల రమేష్ రాజా, జిలుకర తిరుమల్, చారగొండ్ల శివ,గంగు రఘు శర్మ. గుండెవేని కుమారస్వామి, ఆరూరి మహెందర్, జంపాల రాజు, దిలీప్, ప్రవీణ్, గాదెపాక శ్రీను, భాస్కర్, ఎడవెల్లి కృష్ణ, రేపాల అశోక్, సుమలత, రజిత, గుణవతి, సునీత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన గంగ నీళ్ల జాతర

- కిక్కిరిసిన భక్తజనం..... మొక్కలు తీర్చుకొని భక్తులు తిరుగు ప్రయాణం





**సారంగాపూర్,సెప్టెంబర్28(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ మహా అడెల్లి పోచమ్మ గంగ నీళ్ల జాతర భక్తుల పాలిట కొంగు బంగారం, జిల్లా ప్రజల ఇలవేల్పుగా వెలుగొందుతుంది. నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలం అడెల్లిలోని శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయంలో గంగనీళ్ల జాతర ఆదివారం వైభవంగా కొనసాగింది. ప్రతి సంవత్సరం విజయదశమికి ముందు అడెల్లీ పోచమ్మ ఆలయంలో ఈ గంగనీళ్ళ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈయేడు కూడా అంతే వైభవంగా ఈ జాతర కొనసాగింది. ఈ జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో అడెల్లి భక్తి జనసంద్రంగా మారిపోయింది. అయితే ఈ జాతర విశిష్టత ఏమిటంటే అమ్మవారి నగలను పవిత్ర గోదావరి నదికి తీసుకెళ్లి ఆ నది జలాల్లో వాటిని శుద్ధి చేసి తిరిగి తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించడం దసరాకు ముందు నుండి ఈ వేడుకను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పలు గ్రామాలకు చెందిన భక్తులు ఆలయ సిబ్బంది అర్చకులు సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి నగలను ఓ పసుపు గుట్టలో మూట కట్టి ఆ మూటను నెత్తిన పెట్టి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అనంతరం నగల మూటను నెత్తిన పెట్టుకొని పాదయాత్రగా దిల్వార్పూర్ మండలం సాంగ్వీ గ్రామంలో గోదావరి నదికి తీసుకువెళ్తారు. గోదావరి జలాల్లో వాటిని శుద్ధి చేసి మళ్లీ కాలినడకనే అడెల్లికి తిరుగు ప్రయాణం అవుతారు. అమ్మవారి నగలతో సాగిన ఈ ఊరేగింపునకు దారి పొడవున భక్తులు హారతులు పట్టారు. భక్తులు అమ్మవారి నగల మూటను తాకేందుకు పోటీపడ్డారు. అమ్మవారి నగల మూటను స్పృశిస్తే అంత మంచి జరుగుతుందని కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం, అమ్మవారి నగలతో గోదావరి నదికి బయలుదేరిన భక్తులు తమ వెంట గోదావరి జలాలను తీసుకువస్తారు. ఆ నీటిని ఇళ్లలో పంట పొలాల్లో చల్లితే మంచి జరుగుతుందని వారి నమ్మకం, మరోవైపు అమ్మవారి నగల మూటతో సాగిన ఊరేగింపును తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో బయలుదేరారు. డప్పు చప్పుల భక్తుల నృత్యాలు శివసతుల పూనకాలతో ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. దారి పొడవున అమ్మవారి ఆభరణాలపై భక్తులు పసుపు నీళ్లు చల్లుతూ కొబ్బరికాయలు కొడుతూ మొక్కులను తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో నిర్మల్ జిల్లా శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు శ్రీ హరిరావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పి రాజేష్ మీనా, రాజకీయ నాయకులు భక్తులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోఎలాంటి అవంతరాలు తలెత్తకుండా గట్టి బందోబస్తు పోలీసులు ఇచ్చారు. చివరికి భక్తులు మొక్కులు తీర్చుకొని ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 28 (జనం సాక్షి)** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పి. లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్ష్మీ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు అదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):** గ్రూప్ 2 లో ఎక్సైజ్ ఎస్సైగా చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శి కాసర్ల సురేష్ రెడ్డి ఎంపికయ్యారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం విడుదల చేసిన ఫలితాలలో చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైనట్లు తెలిపారు. 2014వ సంవత్సరం నుండి పంచాయతీ కార్యదర్శిగా వివిధ గ్రామాలలో తన సేవలను అందిస్తున్నారు. 2022వ సంవత్సరం నుండి చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ అనంతరం చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. 2024 డిసెంబర్ నెలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన రాత పరీక్షలో గ్రూప్ 2 పరీక్షను రాయగా ఆదివారం తుది ఫలితాలను విడుదల చేయగా ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైనట్లు తెలిపారు. నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి చెన్నారావుపేట మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కావడం పట్ల ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, తోటి పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఆయనను అభినందించారు.

## అమ్మవారి మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలను ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సందర్శించారు. మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంట లతో, అష్టైశ్వర్యాలతో అమ్మవారి ఆశీస్సు లు ఉండాలని కోరుకుంటున్నారు. నియోజకవర్గ ప్రజలందరికి సద్దుల బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు చిలుముల దావ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అమ్మవారికి 108 నైవేద్యాలు.. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



**కడెం: సెప్టెంబర్ 27(జనం సాక్షి)** కడెం మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాలలోనీ మండపాలలో కొలువుదీరిన అమ్మవారు శనివారం రోజున శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి అవతారంలో భక్తులకు దర్శమించింది. పలు గ్రామాలలోనీ మండపాల వద్ద దుర్గ మాత కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు మరికొన్నిచోట్ల నిత్య అన్నదాన కార్యక్రమలు, పూజా కార్యక్రమాలు, ఆయా గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. అలాగే మాసాయిపేట్ గ్రామంలో శనివారం రోజున అమ్మవారికి దుర్గామాత కమిటీ ఆధ్వర్యం లో భక్తుల తెచ్చిన 108 నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు రేవంత్ శర్మ, ఆదినారాయణ శర్మ, గౌతమ్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వగ్రామానికి చెందిన భక్తుడు కొత్తపెల్లి సాయన్న, నరసవ్వ దంపతులు అమ్మవారి మండపం వద్ద శనివారం రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజ కార్యక్రమం తదుపరి భక్తులు తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నదాత కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... నేటికి అమ్మవారు ఆరు రూపాలుగా దర్శనమిచ్చారని, అమ్మవారికి చేపట్టిన ప్రతి కార్యక్రమానికి భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఇప్పటివరకు చేపట్టిన దీపోత్సవ కార్యక్రమం, అలాగే నిన్న కుంకుమ పూజ కార్యక్రమం, నేడు 108 నైవేద్యాల సమర్పణ ఇప్పటివరకు చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యాయని అన్నారు. అలాగే రేపు ఆదివారం రోజున బోనాల కార్యక్రమం ఉంటుందని తదుపరి సోమవారం ఉదయం సరస్వతి అమ్మవారి అక్షరాభ్యాసం కార్యక్రమం సాయంత్ర సమయంలో శాఖంబరిదేవి కార్యక్రమం మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు తరలివచ్చి కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపాకి పాత్రులు ఈ కార్యక్రమంలో దుర్గామాత మాల ధారణ భక్తు లు,ఆడబిడ్డలు గ్రామస్తులుయువకులు,కమిటీసభ్యులు తదితరులున్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్దిఉత్సవాలు



**బైంసా, సెప్టెంబర్28 ,(జనంసాక్షి)** భారతదేశంలో ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా నిర్మల్ జిల్లా బైంసా లో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. కిసాన్ గల్లీలోని సాయిబాబా మందిరంలో నిర్వహిం చారు.ఈ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విజయదశమి ఉత్సవాలను నిర్వహించారు. 1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత హిందుత్వం ఆధార సంస్థలలో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందిఈ కార్యక్ర మంలొ పాల్గొన్న వక్తలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతు. .వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే లక్ష్యంగా, హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా బలోపేతానికి అర్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్ది లో భాగంగా రాబో యే రోజులలో ఇంటింటాజనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**పర్వతగిరి: సెప్టెంబర్ 29: (జనం సాక్షి)**పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన చింతకాయల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందించిన అత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,లి అదేవిధంగా బాలే రాజు గౌడు వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు,చింతకాయల జంపయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూడెం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోదాటి గోపాలరావు, జుట్టు కొండ వీరయ్య, జుట్టుకొండ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, నరుకుడు రవీందర్ కాంగ్రెస్ మండల పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్, జుట్టుకొండ కోటి, జుట్టుకొండ అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జుట్టుకొండ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కన్నె రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బైరి రాజేష్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్, వల్లందాస్ నరసయ్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, నరుకుడు సాలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంద కొమ్మాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వల్లందాస్ సాయిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వల్లందాస్ చిన్న రంగయ్య వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



## నస్పూర్లో పటేల్స్ పెన్ అవగాహన సదస్సు



**నస్పూర్(జనంసాక్షి):** పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క్ (పెన్)కో ఆర్డినేటర్ లేదాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఆదివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో పటేల్ మున్నూరు కాపుల పరిచయం,పెన్ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రంలో పెన్ సంస్థ మున్నూరు కాపుల సమైఖ్యతకు కృషి చేస్తుందని,సంస్థను డాక్టర్ పీఎల్ఎన్ సలాడీ పటేల్, వెంకటేశ్వర్రావు,బేతి శ్రీధర్,ఆకుల శ్రీనివాస్ ,సదానందం టీం స్థాపించిందని,సంస్థలో 25 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు.దేశ వ్యాప్తంగా ఉన్న పటేల్ మున్నూరు కాపులను ఒక వేదిక పైకి తీసుకవచ్చి వారిని అన్ని రంగాల్లో రానించే విధంగా పెన్ కృషి చేస్తుందన్నారు.ప్రతీ సభ్యుడు పటేల్స్ స్నేహ పూరితంగా సమిష్టిగా బతుకు,బ్రతికించు అనే సింద్దాంతో ఒకరికొకరు సహాయం చేసుకుంటూ చేయూతనందించుకోవాలని కోరారు.డిసెంబర్ నెలలో హైదరాబాద్లో రాష్ట్ర స్థాయి సెమీనార్ (వర్క్ షాప్) నిర్వహించడం జరుగుతుందని,వర్క్ షాప్ లో అన్ని రంగాల పారిశ్రామిక వెత్తలు, మేదావులు,విధ్యావంతులు హాజరవుతారని అన్నారు.పటేల్ మున్నూరు కాపులు సామాజికంగా,విధ్యా,వైద్యం,పారిశ్రామిక రంగం, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఈ వర్కషాప్ దిశా దశ నిర్దేశిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్ వాలంటరీ సభ్యులు సాధినేని రమేష్ పటేల్,కాశెట్టి సుధాకర్ పటేల్,ఐండ్ల అభినవ్ పటేల్,శేఖర్ పటేల్,సాతిని అన్వేష్ పటేల్,పెంచాల వేణు పటేల్,భాస్కర్ల రాజేశం పటేల్,సత్యం పటేల్,గుమ్మడి తిరుపతి పటేల్,బోరిగం వెంకటేశ్ పటేల్,నెమిలికొండ కుమార్ పటేల్,మెక్కొండ రవీందర్,శ్రీపతి సదయ్య పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత



**చిట్యాల సెప్టెంబర్ 28 (జనంసాక్షి)** మండలం లోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మోటం రాజు ఫోన్ రెండు నెలల క్రితం పోయింది. వెంటనే బాధితుడు చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ను హైదరాబాద్ లో గుర్తించారు కాగా ఆదివారం మొబైల్ ను తెప్పించి అందజేశారు. మొబైల్ ను గుర్తించడంలో భాగస్వాములైన కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్ఐ శ్రవణ్ కుమార్ అభినందించారు.

# అడవిపంది మాంసం పట్టివేత

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కాసిరెడ్డి పల్లి గ్రామంలో అడవిపంది మాంసాన్ని పట్టుకున్నట్లు బెల్లంపల్లి రేంజ్ ఆఫీసర్ పూర్ణచందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు కాసిరెడ్డి పల్లి గ్రామంలో తనిఖీలు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు గంధం రాజన్న, సిరిగిరి సాయిలు వద్ద అడవిపంది మాంసం లభించిందని అన్నారు. వారిని విచారించగా కన్నాల గ్రామానికి చెందిన ముస్కె శ్రీనివాస్ వారికి రెండు చనిపోయిన అడవిపందులను అప్పగించారని తెలిపారన్నారు. అనంతరం ముస్కె శ్రీనివాస్ ను విచారించగా శనివారం జంగేపల్లి చంద్రమోగిలి పత్తి చేనులో కరెంటు తీగలు అమర్చి రెండు అడవిపందులను హతమార్చినట్లు విచారణలో తెలపగా నలుగురిని అదుపులోకి తీసుకొని అడవిపంది మాంసాన్ని జప్తు చేసి నిందితులను రేంజ్ ఆఫీస్ కు తరలించమన్నారు. ఇట్టి దాడుల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు జె తిరుపతి, గౌరీశంకర్, బీట్ ఆఫీసర్లు బి రాజు, గోపికృష్ణ, సిహెచ్ భాస్కర్ పాల్గొన్నారు.

## దోమల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

- ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి
- డాక్టర్ రాజా రమేష్....



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్,28(జనంసాక్షి):** ఇంటి పరిసరాలలో దోమలు నిలవ కుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని జిల్లా కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ రాజా రమేష్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో దోమల ద్వారా జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ముఖ్యంగా దోమలు పుట్టకుండా అలాగే కుట్టకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.ముఖ్యంగా వాడని రోళ్ళు,కొబ్బరి బొండాలు,పగిలిన కుండలు,కొబ్బరి చిప్పలు,పాత టైర్లు,పాడేసిన బాటిల్స్,కూలర్లు తదితర వాటిలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.అంతేకాకుండా ఆహార పదార్థాలపై మూతలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా దోమల వలన వచ్చే వ్యాధులపై జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రతి వారంలో రెండు రోజులు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు వహించాలని ప్రజలకు ఆయన సూచించారు.కనీస జాగ్రత్తలు వహిస్తే వ్యాధులు రాకుండా చూడొచ్చని తెలిపారు.

## గ్రామాల్లో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** నేడు సోమవారం జరిగే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలకు గ్రామాలలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బందితో రోడ్లకు ఇరువైపుల మహిళలు బతుకమ్మలను తీసుకెళ్లే ప్రదేశాల వరకు మిర్మిట్లు గొలిపే సిరీస్ లైట్లను అమర్చారు. అలాగే బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో, నిమజ్జనం చేసే చెరువు కట్టలు, నీటి కాలువల వద్ద డూమ్ లైట్లు, మైక్ సెట్ లను ఏర్పాటు చేశారు. విద్యుత్ కు అంతరాయం కలిగితే ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను జనరేటర్ సౌకర్యాలను సైతం ఏర్పాటు చేశారు. గ్రామాలలోని మహిళలు బతుకమ్మలను తయారు చేయడానికి ఇప్పటికే రంగురంగుల పూలను సేకరించి ఇళ్లలో సిద్ధం చేసుకున్నారు. ఇదేకాక నూతన వస్త్రాలు, గాజులు, అలంకరణ వస్తువులను సైతం తీసుకునివచ్చి బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వైభోపేతంగా నిర్వహించుకునేందుకు గ్రామాలలోని మహిళలు సన్నద్ధమయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

- సొసైటీ చైర్మెన్ యం మనోజ్ గౌడ్



**పర్వతగిరి సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** పర్వతగిరి మండలం మాల్యా తండా మాజీ ఎంపీటీసీ భూక్య భాస్కర్ కుమారుడి వివాహపు విందు ఆశాలపల్లి కూచన గార్డెన్స్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సొసైటీ చైర్మెన్ యం మనోజ్ గౌడ్ ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు .

# చంద్రమౌళి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- నివాళులర్పించిన ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28(జనంసాక్షి):** ఎంసిపిఐ యు నాయకులు పొనుగోటి చంద్రమౌళి మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన ఎంసిపిఐయు సీనియర్ నాయకులు కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి (86) మృతి చెందాడు. అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చంద్రమౌళి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులు అయినప్పటి నుంచి మరణించే వరకు పార్టీ అంటే ఎంతో అభిమానం అప్యాయత తో పని చేసిన కామ్రేడ్ అన్నారు.కామ్రేడ్ ఓంకార్, కామ్రేడ్ సోమ రాజన్నలతో కలిసి పాపయ్యపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి అహో రాత్రులు కృషి చేశారని గుర్తు చేశారు.పార్టీ అభివృద్ధిని ఓర్వలేని పెత్తందారులు, అరాచక శక్తులు పార్టీ క్యాడర్ పై నిర్బంధాలు చేసినపుడు మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలిచి వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల్లో ముందుండి కార్మికులకు అండదండగా నిలిచి పోరాట ఫలాలు సాధించిన చరిత్ర కామ్రేడ్ చంద్రమౌళిదని కొనియాడారు.ఇది సహించలేని నాటి పెత్తందారులు ప్రజా వ్యతిరేక శక్తులు నాటి పీపుల్స్ వార్ దళాన్ని తీసుకుని వచ్చి కామ్రేడ్ చంద్రమౌళిని చంపటానికి దాడి చేయించారని ఈ దాడిలో కామ్రేడ్ చంద్రమౌళి చని పోయారని గుండాలు విడిచి వెళ్ళారన్నారు. కాని కార్యకర్తల సహకారంతో సరి అయిన సమయంలో కామ్రేడ్ ఓంకార్ సహకారంతో వైద్యం చేయించటం వలన తీవ్రమైన గాయాలతో బతికి బయటపడ్డారని అయిన కామ్రేడ్ చంద్రమౌళిని పాపయ్య పేటకు వస్తె చంపి తీరుతాం అని కరపత్రాలు, పోస్టర్లు వేయడంతో కామ్రేడ్ చంద్రమౌళి వరంగల్, నర్సంపేట పార్టీ ఆఫీసుల్లోనే కాలం వెళ్ళదీయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.వృద్ధాప్యంలో ఆ దెబ్బలు కామ్రేడ్ చంద్రమౌళిని తీవ్రంగా బాధించిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ చంద్రమౌళి పాపయ్యపేటలో గ్రామ సర్పంచ్ లను గెలిపించటంలో కాని కామ్రేడ్ ఓంకార్ ఐదు సార్లు అసెంబ్లీకి ఎన్నికైన ఫలితాల్లో కాని చెన్నారావుపేట సొసైటీ జిల్లాలో అభివృద్ధి చెందిన తీరుకు ప్రముఖ న్యాయవాది అర్వనపెల్లి వెంకటేశ్వరరావు గెలుపొందటంలో కాని వారి సోదరుడు రాజేశ్వర్ రావు తొలి చెన్నారావుపేట మండల అధ్యక్షుడిగా గెలుపొందటంలో కాని విశేషమైన పాత్ర కామ్రేడ్ చంద్రమౌళిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, న్యూడెమోక్రసీ రైతు కూలీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి ఎండి. రాజా సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్, సీనియర్ నాయకులు బిల్ల భూపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



**గూడూరు,సెప్టెంబర్ 28(జనంసాక్షి):** ఇటీవల మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెంద్రుగూడెం గ్రామానికి చెందిన కనుకుల ఎల్లమ్మ, గూడూరు గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీల్ అనారోగ్యం తో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఆత్మకు శాంతి చేకురాలని వేడుకొన్నారు.అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈసందర్భంగా కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,అందరికి అండగా ఉంటానని, ఎవరు అధైర్య పడవద్దని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,చంటి స్వామి,రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్,సయ్యద్, మండల శ్రీను, మండల ఉపేందర్,వల్లెపు నాగరాజు,షాజహాన్, పాల్గొన్నారు.

## సీట్ల కేటాయింపులో పారదర్శకత

- పార్టీ పటిష్టత కోసం పనిచేసే వారికే అవకాశం

**ఖానాపూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** స్థానిక ఎన్నికలలో సీట్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రకటించిన సందర్భంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో కడెం, ఖానాపూర్ ఉమ్మడి మండలాల కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ తో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు వర్తింపజేసిన పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రూపు తగాదాలకు వెళ్లకుండా సమిష్టిగా అభ్యర్థిని ప్రకటించే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించారు. పార్టీలో ఎంతకాలంగా పనిచేస్తున్నారనేది పక్కన పెడితే పార్టీ పటిష్టత కోసం ప్రజల సమస్యలపై స్పందిస్తున్న నాయకులకు అవకాశాలు లభిస్తాయి అని అన్నారు.

# ఘనంగా అమ్మవారికి బోనాలు

- భక్తులతో గ్రామంలో నెలకొన్న సందడి



**కడెంసెప్టెంబర్ 28(జనంసాక్షి):** కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం రోజున అమ్మవారు శ్రీ మహా చండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే గ్రామంలో అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడంతో దుర్గమత కమిటీ ఆధ్వర్యంలో బోనాలు తీసిన ప్రతి ఇంటి నుండి డప్పు, డీజే సప్పులతో ప్రతి ఇంటి నుండి అమ్మవారి వద్దకు ఘనంగా బోనాలను ఎదుర్కొని అర్చకులు అది నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలు ఆడబిడ్డలు మండపం వద్ద బతుకమ్మ ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. మాల ధారణ స్వాములు భక్తులు బోనాలు ఎదుర్కొనే సమయంలో ఆడుతూ పాడుతూ ఊరేగింపుగా తీసుకురావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు దుర్గ మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో దుర్గ మాత కమిటీ సభ్యుల కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.

## శ్రీ మహా చండీ దేవి అలంకరణలో అమ్మవారు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** శ్రీ మహా చండీ దేవి అలంకరణలో దుర్గ దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో ఏడవ రోజు దుర్గాదేవి అమ్మవారిని మహా చండీ దేవి అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిప్ప సుధాకర్ అనురాధ, మంచోజు వెంకన్న సుజాత, బేతం శ్రీనివాస్ సునీత, చిప్ప ప్రవీణ్ వాణి, ఝాన్సీ, స్వప్న, మానస, వేముల శ్రీరామ్, మంచోజు మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శారద శిశు మందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 28 జనంసాక్షి**చదువులమ్మ ఒడిలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ వృత్తి రీత్య ఎక్కడెక్కడో ఉంటున్న స్నేహితులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో ఒక వేదిక ఎంచుకొని చిన్ననాటి మధుర స్మృతులను పంచుకున్నారు .ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో శ్రీరాంపూర్ ఏరియాలోని శారద శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు హాజరై తమకు ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను వేదికపై పిలిచి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు . ఆత్మీయ సమ్మేళనానికి విద్యార్థి విద్యార్థినిలు పెద్ద మొత్తంలో తరలివచ్చి తమ కుటుంబంతో సహా వచ్చి చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు . ఆనందోత్సాహాల మధ్య ఆత్మీయంగా పలకరించుకున్నారు.20 ఏళ్ల కింద స్కూల్ సంబంధించి విషయాలు చర్చించుకుంటూ హ్యాపీగా గడిపారు . విద్య నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ మీ మీ రంగాల్లో మరింత రాణించాలని దీవించారు .ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వడ్నాల సత్యనారాయణ, పెరిక సత్తయ్య, పింగిలి సంపత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,రామకృష్ణ ,ఉట్ల రాజనందం, సత్యనారాయణ, ఉపాధ్యాయునీలు ఉజ్వల ,గాయత్రి ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరిశీలించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బందితో, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య, నాయకులు మునిమంద రమేష్, దావ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 28 (జనం సాక్షి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నగరంలోని రంగశాయిపేట జనతా పరపతి సంఘంలో ఆదివారం విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శెంకేశి శంకర్ రావు ముఖ్యవక్తగా హిందూ వాహిని అఖిల భారతీయ సహ సంఘటన్ మంత్రి దేవేందర్ జి మాట్లాడుతూ దేశంలోని ప్రతి బస్తీ, గ్రామంలో విజయదశమి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వంద సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ దేశం కోసం చేసిన సేవా కార్యక్రమాలు, ఉద్యమాలను కొనియాడారు. ముఖ్యంగా ఈ శతాబ్ది ఉత్సవాలలో ప్రతి గ్రామంలో పంచపరివర్తన అనగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక, సమరసిత, స్వదేశీ పౌరనియమాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని, అదే భారత దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో పద సంచలన్ (రూట్ మార్చ్) చేయడం జరిగింది. ఇందులో సుమారు వందమంది గణావేశ స్వయంసేవకులు దేశభక్తి గేయాలు, నినాదాలతో గ్రామం మొత్తం తిరిగి హిందూ సంఘటన్ శక్తిని ప్రదర్శించడం జరిగింది.

# భగత్ సింగ్ ఆశయాలను యువత కొనసాగించాలి

### ఎంసిపిఐయూ పిలుపు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, (జనంసాక్షి)**భగత్ సింగ్ ఆశయాలను యువత కొనసాగించాలని ఎంసిపిఐ యూ నాయకులు పిలుపునిచ్చారు. విప్లవ సింహం భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐయూ నాయకులు పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి, బ్రిటిష్ వాళ్ళను దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించిన గొప్ప విప్లవ సింహం భగత్ సింగ్ అన్నారు. యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన, ప్రబోధించిన వీర కిశోరం, విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈదేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపి ందని, చైతన్యాన్ని రగిలించిందని, అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని అన్నారు. ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని, కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని, అధికార మార్పు మాత్రమే జరిగిందని, తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని అన్నారు. ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం, దోపిడి పోలేదని, విద్య, వైద్యం, ఉద్యోగం, దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు, ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. బ్రతుకు బండిని లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని, పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్, ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి సంజయ్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపురూపం




**తొర్రుర్,28,సెప్టెంబర్ (జనం సాక్షి)** తొర్రుర్ మండలం లోని చెర్లపాలేం విద్యార్థిని విద్యార్థులు 1999-2000బ్యాచ్ వారు పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనంని ఘనంగా నిర్వహించారు.మనిషి జీవితంలో విద్యార్థి దశ అనేది ఒక పసివయసు తోటలాంటిది. ఆ తోటలో స్నేహపువ్వులు పూస్తాయి, జ్ఞానఫలాలు పక్వం చెందుతాయి, గురువుల నీడలో క్రమశిక్షణ విత్తనాలు నాటుతాయి. మన బాల్యం, కౌమారం అన్నీ కలిపి ఆ పాఠశాల ఆవరణలోనే రూపుదిద్దుకుం టాయి. అందుకే విద్యార్థి దశ జ్ఞాపకాలు మన హృదయంలో ఎన్నటికీ చెరిగిపోని అక్షరాల్లా నిలుస్తాయి. అలాంటి జ్ఞాపకాలను మరోసారి మేల్కొలిపేందుకు, పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాన్ని బలపరచేందుకు, పాఠశాల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసేందుకు జరుపుకునేది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనజ్ఞాపకాల పునరాగమన యాత్రసమ్మేళనం రోజున పాఠశాల గేటు దాటి అడుగు పెట్టగానే పూర్వ విద్యార్థుల మనసుల్లో పాత జ్ఞాపకాల ప్రవాహం ఉప్పొంగింది. ఒకరు “ఇక్కడినుంచే నేను మొదటిసారి పాఠశాల ప్రవేశం చేశాను” అని స్మరించుకున్నారు. మరొకరు “ఈ మైదానంలోనే నా మొదటి క్రికెట్ మ్యాచ్ ఆడాను” అన్నారు. ఇంకొకరు “ఈ తరగతి గదిలో గురువుగారు ఇచ్చిన ప్రోత్సాహమే నాకు జీవితంలో మార్గదర్శక కాంతి” అని అన్నారు.గోడలపై రాసిన అక్షరాలు, చెట్ల నీడలో కూర్చున్న జ్ఞాపకాలు, మధ్యంతరాల్లో జరిగిన అల్లరి, మధ్యాహ్న భోజనం కోసం పెట్టె పంచుకున్న స్నేహాలు అన్ని ఒక్కసారిగా మళ్లీ సజీవం అయ్యాయి. కొంతమంది పూర్వ విద్యార్థుల కళ్లలో ఆనందబాష్పాలు మెరిశాయి. చిన్నప్పటి నిర్లక్ష్యపు నవ్వులు, క్రమశిక్షణకు దొరికిన శిక్షలు, గురువుల ప్రేముమొత్తం ఇప్పుడు జీవితాన్ని మార్చిన అమూల్యమైన పాఠాలుగా గుర్తుచేసుకున్నారు .గురువుల పట్ల కృతజ్ఞతాభివ్యకిసమ్మేళనం వేదికపై పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా తమ అనుభవాలను పంచుకున్నారు. “గణితశాస్త్రంలో భయపడే నేను, మీ బోధన వల్లే ఈరోజు టీచర్ గా ఎదిగాను” అని ఒక పూర్వ విద్యార్థి అన్నారు.ఇలాంటి ఉదాహరణలు వినిపించగానే సభలో కూర్చున్న గురువుల ముఖాల్లో గర్వభావం మెరుస్తూ కనిపించింది. “మేము ఇచ్చిన చిన్నచిన్న పాఠాలు ఈరోజు మా పిల్లల జీవితాలను ఇంత ఎత్తుకు తీసుకెళ్తాయని చూడటం మాకు పరమానందం” అని వారు స్పందించారు.పూర్వ విద్యార్థుల విజయగాథలుసమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులలో చాలామంది ఉన్నత స్థాయిలలో ఎదిగి ఉన్నారు. .తమ విజయాలను చెప్పేటప్పుడు అందరూ ఒక మాటలో ఏకీభవించారు“ఈ పాఠశాలే మా బలమైన పునాది. గురువుల బోధనలు, ఇక్కడి వాతావరణమే మా విజయానికి కారణం.సమాజానికి సందేశంఈ సమ్మేళనం కేవలం పూర్వ విద్యార్థులకే పరిమితం కాలేదు. ప్రస్తుత విద్యార్థులకు కూడా ఇది ఒక స్ఫూర్తిదాయక వేదికగా నిలిచింది. విజయవంతమైన పూర్వ విద్యార్థులను చూసి ప్రస్తుత విద్యార్థులలో నూతన ఉత్సాహం పుట్టింది. “మేము కూడా కష్టపడి చదివితే భవిష్యత్తులో ఇలాగే ఎదగవచ్చు” అన్న నమ్మకం వారి మనసుల్లో ముద్రించబడింది.పూర్వ విద్యార్థుల అనుభవాలు, కష్టపాటు కథలు, ఎదురైన సవాళ్లు అన్ని%శ్రీ% ప్రస్తుత విద్యార్థులకు ఒక ప్రత్యక్ష పాఠం లాంటివి అయ్యాయి. ఇది సమాజానికి ఒక గొప్ప సందేశయి విద్య అనేది జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం అని.పాఠశాల అభివృద్ధి వైపు ఒక అడుగు.సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం తాము చేయగల సహకారం గురించి చర్చించారు. .‘మన పాఠశాల మనకు ఇచ్చింది ఎన్నో. ఇప్పుడు తిరిగి ఇవ్వాల్సిన సమయం వచ్చింది” అనే భావన వారందరిలో ప్రతిధ్వనించింది. ఇది పాఠశాల భవిష్యత్తు కోసం ఒక సుస్థిరమైనఅడుగు.సంస్కృతీ ప్రదర్శనలు, భావోద్వేగ క్షణాలు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఒక జ్ఞాపకాల విందు మాత్రమే కాదుబీ అది భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే వేదిక కూడా. ఇది గతాన్ని గుర్తుచేస్తూ, వర్తమానాన్ని ఆనందిస్తూ, భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసే ఒక సేతువుగా నిలుస్తుంది.పాఠశాలలో నేర్చుకున్న పాఠాలు, గురువుల బోధనలు, స్నేహితుల మమకారం అన్ని కలిపి మన జీవితాన్ని శాశ్వతంగా ప్రభావితం చేస్తాయి. ఈ సమ్మేళనం మనకు చెబుతున్న గొప్ప సందేశం ఇదే: “పాఠశాల అనుబంధం ఎప్పటికీ చావదుబీ అది ఎల్లప్పుడూ మన హృదయంలో సజీవంగా ఉంటుంది.

# నూతన సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే




**పర్వతగిరి: సెప్టెంబర్ 29 :(జనం సాక్షి)** పర్వతగిరి మండలం జమాలపురం గ్రామంలో 33%ఎజ% సబ్ స్టేషన్కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజల సంక్షేమల కోసం ఎన్నో పథకాలను అమలు లోకి తీసుకువచ్చి ఆచరణ చేస్తున్నామని.. రైతుల ఇబ్బందులను గమనించి 24 గంటల కరెంట్ అందిస్తూ అందులోని లోటుపాట్లను గుర్తించి ప్రస్తుతం ఉన్న సబ్ స్టేషన్ లపై భారం పడకుండా ప్రత్యేక చొరవతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో ప్రోసిడింగ్ లు తీసుకు రావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధికార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక అసత్యపు ప్రచారాలు చేస్తుందని అన్నారు.కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర సంపాదన లక్షల కోట్లు దోచుకుని రైతులకు తెలంగాణ ప్రజలకు పంగనామం పెట్టి ఇప్పుడు ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడిగా తెలంగాణ భవిష్యత్తును ఆలోచించి ఎన్నో నూతన సంస్కరణలు చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో కొంతమేర గందరగోళం జరగడం అనుకున్న విధంగా రిజర్వేషన్లు స్థానికంగా రాకపోవడం బాధాకరమని ఈ విషయాన్ని సిఎస్ దృష్టికి తీసుకువెళ్లి ఏమైనా పరిష్కారం దొరుకుతుందో న్యాయం జరుగుతుందో అని చూస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ వీడియో ఆపరేషన్ ఇంచార్జీ డిఈ ఆపరేషన్ ఆనంద్ స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి, ఈఈ వెంకటరమ్ నాయక్,ఏడిఈ తిరుపతి, డిఈ ఈ కన్స్ట్రక్షన్ హరిజ్య నాయక్, ఏడి కన్స్ట్రక్షన్ రాజు, ఏనుగల్లు ఏఈ శివకుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, అత్తి కుమారస్వామి, కనకరాజు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

## మోడల్ కాలనీ అధ్యక్షుడు అక్కెనపల్లి అంజయ్య



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 28 ( జనం సాక్షి ) :**బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన యువకిశోరం ఉరి కొయ్యలను ముద్దాడి తమప్రాణాలను లెక్కచేయ కుండా అతి చిన్న వయసులోనే ప్రాణాలు తృణంగా పెట్టిన భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసా గించాలని మోడల్ కాలనీ అధ్యక్షుడు అక్కెనపల్లి అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్లో భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ సింగ్ అధ్య క్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో భగత్ సింగ్ విగ్ర హాన్ని ఏర్పాటు చేయాలని అందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య చొరవ చూపాలని కోరారు. యువతరానికి ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ లాంటి విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఆయన ఆశయాలు కొనసాగిస్తున్నట్లు ఉంటుందని అన్నారు.భగత్ సింగ్ జయంతి సందర్భంగా మాడల్ కాలనీలో పండ్లు,స్వీట్లుపంపిణీ ట్యాంక్ సుందర్ సింగ్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షు డు అక్కెనపల్లి నందు,సాయి,బచ్చన్ సింగ్, హీరా సింగ్, విజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజేందర్ మృతి కార్మికులకు తీరని లోటు

## యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ఏఐటీయూసీ యూనియన్ భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి మధగాని విజేందర్ మృతి కార్మికులకు, ఏఐటీయూసీ యూనియన్ కు తీరని లోటని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లిలో మృతుని కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించారు. విజేందర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భూపాలపల్లి సింగరేణి కెటికె 2లో పనిచేసిన విజేందర్ అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం బాధకరమన్నారు. విజేందర్ కార్మికుల సమస్యల పట్ల స్పందిస్తూ అందరి ఆధరాభిమానాలు చూరగొన్నాడన్నారు. కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తామన్నారు. తొందరలో యూనియన్ నాయకులు విజేందర్ తో పాటు ఏడుకొండలు, పుల్లయ్య ల స్మారాకార్థం స్తూపం నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28(జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి పరామర్శించారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామగోని సూరయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్,మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, చింతల సాంబరెడ్డి, బైరీ మురళి, మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ తప్పెట స్వామి, ముత్యాల శ్రీనివాస్, వెనకతల ఇంద్రయ్య, గొట్టే ఐలయ్య, గొట్టె శివకుమార్, నరిగె శ్రీనివాస్, ముత్యాల సాంబయ్య, మైదం సతీష్, తప్పెట అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ మహాసభలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఊ% ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా 4వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు, మున్సిపల్ కార్మికులకు చెల్లించాల్సిన ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తీర్మానించారు. మహాసభకు మున్సిపల్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సావనపెల్లి వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఎస్కే యాకుబ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం చనిపోయిన నాయకులకు, కార్మికులకు మహాసభ సందర్భంగా సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సావనపెల్లి వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కార్మికులను శ్రమ దోపిడికి గురిచేస్తుందన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ మున్సిపల్ కమిషనర్లు మాత్రం ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. కార్మికులకు జమ చేయాల్సిన ఈఎస్ఐ డబ్బులు కూడా జమ చేయడం లేదని, దీనివల్ల ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు వైద్య సదుపాయాలు అందక చనిపోతున్నారన్నారు. ఒక్క పూట పని విధానం అమలుచేయాలని, రిప్లేస్మెంట్ కొరకు చనిపోయినా, అనారోగ్యంతో బాధపడుతున్నా, పని చేయలేని పరిస్థితుల్లో, 60 సంవత్సరాలు నిండిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఓనర్ కం డ్రైవర్ స్వచ్ఛత ఆటో డ్రైవర్లను అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలన్నారు. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 2వ తారీకు లోపు వేతనాలు ఇవ్వాలన్నారు. అనంతరంసిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్బోజు రమణ, దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకుంటు కనీస వేతనాలు ఇవ్వకుండా చట్టబద్ధహక్కులు కల్పించకుండా శ్రమ దోపిడి గురిచేస్తుందన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను అమలు చేసే దిశగా ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో పోరాటాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి సంకె రవి, సిఐటియు మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్, రవి, శ్రీనివాస్, ప్రభాకర్, రాజేష్, లక్ష్మీనారాయణ, కమల్, శివ, కిరణ్, లింగయ్య, కృష్ణ, కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.– నూతన కార్యవర్గం ఎన్నికతెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఊ% ఎంప్లాయిస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా భగత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే యాకూబ్, కాసర్ల రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు మరేపెల్లి మహేందర్, చిట్యాల నరసయ్య, జె స్వప్న , కోశాధికారి సుమన్ సభ్యులు చిన్న రాజన్న, దేవవరం ముగ్గురు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న రితీష్ రాథోడ్

**కడెం: సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**కడెం మండలంలోని సారంగాపూర్, లింగాపూర్, మాసాయిపేట్ గ్రామాలలో కొలువుతీరినటువంటి దుర్గ మాత అమ్మవార్ల ను ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ మరియు కడం మండల్ బీజేపీ అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా వారిని సన్మానించారు. తదుపరి అన్నదాత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు అడ్వాల సురేష్, సందు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ దంపతులు పట్టణంలోని అంబేడ్కర్ నగర్, విద్యానగర్ కాలనీలలో దుర్గా మాత మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనాలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పడిగల భూషణ్, మున్సిపల్ మాజీ చైర్మన్, రాజురా సత్యం, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్ లతోపాటు విద్యానగర్ యూత్ అధ్యక్షుడు పరాంకుశం శ్రీనివాస్, నిర్వాహకులు ఎనుగందుల నారాయణ, లాలు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా గోవర్ధన్

**ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్**
**ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల డీలర్లు**
**నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన మండల డీలర్లు**

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 28 (జనం సాక్షి) :** వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గజ్జి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మేరకు ఆదివారం వరంగల్ నగరంలోని కొత్తవాడ విన్నర్ వీల్ క్లబ్లో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మొత్తం 85 మంది రేషన్ డీలర్ల గాను 67 మంది హాజరైనట్లు సంఘం ఎన్నికల నిర్వహకులు తెలిపారు. పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జి గోవర్ధన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అందరం సమిష్టిగా ఉండి రేషన్ డీలర్ల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అందరూ ఐకమత్యంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష కార్యదర్శులను డీలర్లు అందరూ సన్మానించు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి చెట్టిపల్లి దామోదర్, కిలా వరంగల్ మండలము అధ్యక్షులు కార్యదర్శి మందా భారతీ రామచందర్, మంద వాని మహేందర్, మరియు గుడిబోయిన గోపాలరావు, మాడిశెట్టి కొమురయ్య, బండి లక్ష్మణ్ , బసవరాజు సాంబయ్య, లెక్కర్ల్స్ రాజకుమార్, షబ్బీర్, భద్రయ్య, బసవరాజు రమేషు, ఏకదర్శిని, మంద శీను, లయన్స్ అప్ప రాజు, చంద్రమోహన్, సత్యనారాయణ, పుల్ల కుమార్, సాగర్ ధర్మారావు లలిత్ ఆనంద్ రావు సుకుమార్ పాల్గొన్నారు.




# వైద్యం అందిస్తూ.. అడవిలో వదిలేస్తూ..

మాంజ పూర్తిగా తొలగించి దానిని సురక్షితంగా నింగిలో వదిలి వేసి పక్షి ప్రాణాలను కాపాడాడు. గతంలో ఆయన నీటిలో చిక్కుకున్న అడవి బాతు, ఇంకా అరుదైన గుడ్ల గూబను అపాయం నుంచి కాపాడి వాటిని జిల్లా కేంద్రంలో ఉన్న పశు సంవర్ధక దవాఖానకు తీసుకెళ్ళి వైద్యునికి చూపించి దానికి వైద్యం అందించి అడవిలో సురక్షితంగా వదిలివేశారు. ఇలా ఆపదలో ఉన్న పక్షులను కాపాడుతూ కృష్ణ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ గా అందరి మన్ననలను చూరగొంటున్నాడు.

## చిల్పూర్ దేవస్థానానికి లక్ష విలువగల స్టీల్ హుండీలు బహుకరణ



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 28 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంకు ఆదివారం రోజున చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి లక్ష్మి - రామస్వామి, నాగస్రవంతి - వేణుగోపాల్, శ్రీ స్వామి వారికి సుమారుగా ఒక లక్ష రూపాయలు విలువ గల స్టీల్ హుండీలను బహుకరించినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్రావు, కార్యనిర్వాహ ణాధికారి బి లక్ష్మీ ప్రసన్న,సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకు లు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయసిబ్బంది విశాల్,కృష్ణా, మహేష్,రాజశేఖర్,ధర్మకర్తల మండలి సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**మహాదేవపూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** మహదేవపూర్ మండలం బెగూలుర్ గ్రామానికి చెందిన మందలక్ష్మి రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఇంటిగోడకూలి ప్రమాదవశాత్తుకు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ప్రొఫెషన్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా దెబ్బలు తగిలిన వారి భర్తను కూడా హాస్పిటల్ కి తీసుకువెళ్లి వైద్యం చూపిస్తానని భరోసా కల్పించారు.

## గ్రూప్ 2 కు రామారావు ఎంపిక

**చిట్యాల సెప్టెంబర్ 28( జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 ఫలితాలలో మండలంలోని భౌసింగ్ పల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామారావు ఎంపికయ్యారు. ఆదివారం టీజీపీఎస్సీ గ్రూప్లో గ్రామానికి చెందిన పుల్లూరి రామ-భీమ్ రావు దంపతుల కుమారుడు రామారావు ఇటీవల బీటెక్ పూర్తి చేసి గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో ఎంపీవోగా ఎంపికయ్యారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

**మోడల్ కాలనీ అధ్యక్షుడు అక్కెనపల్లి అంజయ్య**



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన యువకిశోరం ఉరి కొయ్యలను ముద్దాడి తమప్రాణాలను లెక్కచేయ కుండా అతి చిన్న వయసులోనే ప్రాణాలు తృణంగా పెట్టిన భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసా గించాలని మోడల్ కాలనీ అధ్యక్షుడు అక్కెనపల్లి అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్గన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్లో భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ సింగ్ అధ్య క్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్గన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో భగత్ సింగ్ విగ్ర హాన్ని ఏర్పాటు చేయాలని అందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య చొరవ చూపాలని కోరారు. యువతరానికి ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ లాంటి విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఆయన ఆశయాలు కొనసాగిస్తున్నట్లు ఉంటుందని అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా మాడల్ కాలనీలో పండ్లు,స్వీట్లుపంపిణీ ట్యాంక్ సుందర్ సింగ్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షు డు అక్కెనపల్లి అంజయ్య, సభ్యులు రమేష్, రాజు, అమరాజు బాబు, శ్రీధర్, పులి వినయ్, కుమార్, నందు,సాయి,బచ్చన్ సింగ్, హీరా సింగ్, విజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల భయంతో వణికిపోతున్న రత్నగిరి గ్రామం

**పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 28(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో వీధుల వెంట గడ్డి పెరిగిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగాయి. దీంతో గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై గ్రామ ప్రజలు ఎన్నిసార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి ప్రజలు ఫిర్యాదు చేసినప్పటికీ ఆమె పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పండుగ సందడి ఎక్కువగా ఉండటంతో పిల్లలు బయట ఎక్కువగా ఆడుకోవడంతో దోమల భయంతో వణుకుతున్నారని వారు వాపోయారు. కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల మాకు వ్యాధులు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు?అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల కారణంగా గ్రామంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శి పై అధికారులు వెంటనే స్పందించి గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు ,సెప్టెంబర్ 28 (జనం సాక్షి)** : తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త పురుమ వెంకటయ్య ఇటీవలే మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు . ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## వీరభద్ర స్వామి అలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్:28(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు సందర్భంగా ఆదివారం ఆలయ అర్చకులు అమ్మవారిని శీ భవాని దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు భక్తిభావ పూర్వకంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో భక్తుల అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ఆరాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పీ.కిషన్ రావు,అర్చకులు దేవస్థాన సిబ్బంది. గ్రామ ప్రజలు, విశాల సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**
**కొయ్యురు లో కార్డెన్ సర్చ్**



**మల్హర్, సెప్టెంబర్ 28(జనం సాక్షి) :** మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఆదివారం కాటారం డిఎస్పి సూర్య నారాయణ, సిఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో ఎస్సై కొయ్యూరు నరేష్, రాజన్, ఎస్సై కాటారం శ్రీనివాస్, ఎస్సై మానస, ఎస్సై మహేష్, 10 సివిల్ కానిస్టేబుల్ మరియు 20 టీజీఎస్పి కానిస్టేబుల్స్ అందరూ కలిసి కొయ్యూరు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్డెన్ సర్చ్ లో భాగంగా మొత్తం 7 నంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు 25 డాక్యుమెంట్స్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు గుడుంబా, గంజాయి వంటి చెడు వ్యసనాలపై మరియు సైబర్ క్రైమ్ బండి ఆధునిక నేరాలపై, మోటార్ వెహికల్ కి సంబంధించిన నియమాలపై, సీసీ కెమెరాలు పై, డయల్ 100 పై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై కఠినంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ దసరా పండుగని ప్రశాంతమైన వాతావరణంలో గొడవలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కొయ్యూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.